సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com


పేజీలు : 8

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 290 పేజీలు: 8 బుధవారం 5 -3-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606




ఆంధ్రప్రదేశ్ మారి టైం బోర్డ్ చైర్మన్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్
దామచర్ల సత్య అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

మీ రావులపల్లి ప్రవీణ్ కుమార్ చౌదరి
దామచర్ల సత్య యువసేన సింగరాయకొండ

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 290 పేజీలు: 8 బుధవారం 5 -3-2025 వెల: 5/రూ -

## విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



# అక్రమ కేసులు.. కుట్ర రాజకీయాలు..

## కూటమి నేతలపై రోజా ఫైర్


చిత్తూరు జిల్లా: చిత్తూరు సబ్ జైలులో ఉన్న నగరి మండలం దేసురు అగరం టీడీపీ నాయకుల అక్రమ కేసులో అరెస్టయి రిమాండ్‌లో

2లో

# రాజధాని పేరుతో 3 ముక్కలాట

- అమరావతిని శ్మశానమన్నారు
- రాజధానిని సర్వనాశనం చేశారు
- మనం తిరిగి గాడిన పెడుతున్నాం
- విశాఖ స్టీల్‌ప్లాంటుకు ప్యాకేజీ, రైల్వే జోన్ సాధించాం
- 3 పార్టీల ఐక్యత శాశ్వతం కావాలి
- విజయోత్సవ సభలో చంద్రబాబు
- రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతోంది: లోకేశ్

అమరావతి: వైసీపీ నేతల గురించి మాట్లాడి సమయం వృథా చేసుకోవడం తనకిష్టం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'వారితో ఎవరూ లాలూచీపడొద్దు. వారు రాజకీయాలను కలుషితం చేశారు. మన వాళ్లకూ లంచాలిచ్చి పబ్బం గడుపుకొనే ప్రయత్నం చేస్తున్నారు.





# రాజ్యసభకు నాగబాబు!

- ఆమోదించిన సీఎం చంద్రబాబు
- సాయిరెడ్డి వైదొలగిన స్థానంలో ఎంపిక?
- అక్కడ బీజేపీ పోటీచేస్తుందని ప్రచారం
- ఒకవేళ నాగబాబుకే ఇస్తే బీజేపీకి ఎమ్మెల్సీ!
- అటు టీడీపీలో భారీగా ఆశావహులు

# సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి

## 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు

- ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- మహిళా సమాఖ్యలకు బస్సులు
- అద్దెకు ఆర్టీసీకి.. బస్సుపై నెలకు రూ.77,220 రాబడి



న్యూఢిల్లీ: పౌర సరఫరాల శాఖకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1,891 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

2లో




# సోషల్ ఖాతాలపై 'ఐ'టీ!

- ఐటీ విభాగానికి విస్తృత అధికారాలు కల్పిస్తూ చట్ట సవరణ
- ఈ-మెయిల్స్, సామాజిక మాధ్యమ ఖాతాలు, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను తనిఖీ చేసే అధికారం
- వ్యక్తిగత గోప్యతకు భంగం కలగవచ్చంటున్న నిపుణులు

# 15 కిలోల బంగారం స్మగ్లింగ్..

2లో

## కన్నడ నటి అరెస్ట్



# ఓటేయలేని పట్టభద్రులు, టీచర్లు



- ఈ దఫా ఎన్నికల్లో భారీగా చెల్లకుండా పోయిన ఎమ్మెల్సీ ఓట్లు
- గ్రాడ్యుయేట్ పరిధిలో 28 వేలు, టీచర్లవి 1,396 ఓట్లు ఇన్‌వ్యాలిడ్
- చెల్లని ఓట్లు ఎవరి కొంపముంచుతాయో నని గ్రాడ్యుయేట్ అభ్యర్థుల ఆందోళన

కరీంనగర్: పేరుకు వారు పీజీలు, పీహెచ్‌డీలు చేసిన పట్టభద్రులు... పది మందికి పాఠాలు చెప్పి భావి భారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు. అయితే వారిలో కొందరు ఎమ్మెల్సీ ఓటు కూడా సరిగ్గా వేయలేకపోయారు. కరీంనగర్–మెదక్%–ఆదిలాబాద్–నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 3.55 లక్షల ఓట్లకుగాను 2,52,100 ఓట్లు పోలయ్యారు. అందులో సుమారు 28,000 ఓట్లను చెల్లనివిగా పరిగణించారు. ఇందుకోసం ఒకటికి రెండుసార్లు వెరిఫికేషన్ కూడా చేశారు. కరీంనగర్–మెదక్–ఆదిలాబాద్–%నిజామాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీలో 897 ఓట్లు, వరంగల్–ఖమ్మం–నల్లగొంట టీచర్స్ ఎమ్మెల్సీ పరిధిలో 499 ఓట్లు చెల్లలేదు. చెల్లని ఓట్ల సంఖ్య భారీగా ఉండటంలో అవి ఎవరి కొంపముంచుతాయోనన్న ఆందోళన గ్రాడ్యుయేట్ అభ్యర్థుల్లో కనిపిస్తోంది. వాస్తవానికి ఈసారి ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో అధికారులు మంచి ప్రచారమే కల్పించారు. దీనికితోడు అభ్యర్థులు


- మిగతా 2వ పేజీలో



# పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని

## పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ
## వంతారాలో పర్యటించి వివరాలు తెలుసుకున్న ప్రధాని

అహ్మదాబాద్: వంతారాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. గుజరాత్ పర్యటనలో భాగంగా ఆయన జామ్‌నగర్ జిల్లాలో 3,500 ఎకరాల విస్తీర్ణంలో అధునాతన వసతులతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సందర్శించారు. రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ఏర్పాటు చేసిన ఈ వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో 1.5 లక్షలకు పైగా జంతువులు, పక్షులను సంరక్షిస్తున్నారు. నిపుణుల సంరక్షణలో అరుదైన, అంతరించిపోతున్న జాతులను కాపాడుతున్నారు. ఈ కేంద్రానికి వచ్చిన ప్రధాని మోదీకి.. ముకేశ్ అంబానీ కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు.



# అక్రమ కేసులు.. కుట్ర రాజకీయాలు..

ఉన్న వైఎస్సార్‌సీపీ నేతలను మాజీ మంత్రి ఆర్కే రోజా పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ రాజ్యాంగ విరుద్ధంగా తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. "వైఎస్సార్‌సీపీ నాయకులకు బెయిల్ వచ్చే లోపే.. మరో కేసు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పక్కన పెట్టి పీటీ వారెంట్, కేసులు అన్ని ఒకే చోట విచారించాలని చెప్తున్నా పట్టించుకోవడం లేదు. అధికారులు.. కూటమి నేతలు చెప్పినట్లు ప్రవర్తిస్తే కచ్చితంగా తగిన మూల్యం చెల్లించక తప్పదు. రానున్న రోజుల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలో వస్తుంది. 9 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేతకాని ప్రభుత్వంగా మారిపోయింది" అని రోజా దుయ్యబట్టారు. "ఉత్తరాంధ్రలో ఉద్యోగ ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వం అభ్యర్థిని ఓడించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం, వీధి వీధిలో బెల్ట్ షాపులు ఎక్కువై పోయాయి. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో గంజాయి సాగు చేస్తుంటే నిద్ర పోతున్నారా అని అడుగుతున్నా. హెూం మంత్రి ఇంటికి సమీపంలో గంజాయి సాగు చేస్తున్నారు. రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారిపోయింది" అని రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజ్యసభకు నాగబాబు!

అమరావతి: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సోదరుడు కె.నాగబాబుకు రాజ్యసభ సీటు ఇవ్వనున్నారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో ప్రకటించారు. దీంతో ఆయనకు తొలుత ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇస్తారని నిన్నటివరకు అంతా భావించారు. అనూహ్యంగా ఇప్పుడు ఎమ్మెల్సీ కాకుండా రాజ్యసభ సీటు ఇవ్వాలన్న ప్రతిపాదన జనసేన నుంచే రావడంతో టీడీపీ అధినేతఆమోదం తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. వాటిలో ఒక స్థానం నాగబాబుకు ఖాయమని తొలుత అనుకున్నారు. కానీ ఆయన రాజ్యసభ వైపు మొగ్గు చూపడంతో ఆ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారన్నది ఆసక్తిగా మారింది. కాగా.. వైసీపీ నేత విజయసాయిరెడ్డి రాజీనామా చేయగా ఖాళీ అయిన స్థానానికి జరిగే ఉప ఎన్నికలో నాగబాబును నిలపాలని పవన్ కల్యాణ్, చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఆ స్థానంలో బీజేపీ తన అభ్యర్థిని నిలుపుతుందన్న ప్రచారం ఉంది. ఒకవేళ ఆ సీటును నాగబాబుకు ఇచ్చేపక్షంలో.. ఆయనకు కేటాయిద్దామనుకున్న ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ అడిగే అవకాశాలు ఉన్నాయి.

**టీడీపీలో పోటాపోటీ**

ఎమ్మెల్సీ పదవులు ఆశిస్తున్న టీడీపీలోని ఆశావహులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను కలిసి వెళ్తున్నారు. మంగళవారం లోకేశ్‌ను కలిసినవారిలో మాజీ ఎమ్మెల్సీలు బుద్ధా వెంకన్న, బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీ ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, ప్రస్తుతం రిటైరవుతున్న ఎమ్మెల్సీలు బీటీ నాయుడు, దువ్వారపు రామారావు, పర్చూరి అశోక్‌బాబు ఉన్నారు. వీరితోపాటు మాజీ మంత్రి దేవినేని ఉమ, మాజీ రాజ్యసభ సభ్యుడు కేఎం సైఫుల్లా తనయుడు జియావుల్లా కూడా ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. మైనారిటీలకు అవకాశం ఇస్తే తన పేరు పరిశీలించాలని ఆయన కోరుతున్నారు. ఇదే కోటాలో విశాఖకు చెందిన మహమ్మద్ నజీర్ కూడా ఆశిస్తున్నారు. బుద్ధా వెంకన్న ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితోపాటు వెళ్లి చంద్రబాబును కలిశారు. తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బలంగా గళం వినిపించానని, తనపై 37 కేసులు పెట్టారని అధినేత దృష్టికి తీసుకెళ్లారు. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటిపై జోగి రమేశ్ దాడికి వచ్చినప్పుడు గట్టిగా ప్రతిఘటించడం... స్థానిక ఎన్నికల సందర్భంగా పల్నాడులో తనపై జరిగిన దాడి... ఇతర సందర్భాల్లో పార్టీ తరఫున చేసిన పోరాటాల గురించి గుర్తుచేశారు. బీసీ (గవర) కోటాలో తనకు ఎమ్మెల్సీ ఇస్తే ఉమ్మడి కృష్ణాతోపాటు విశాఖ జిల్లాలోని నియోజకవర్గాలపైనా ప్రభావం ఉంటుందని తెలియజేశారు. తమకు మరోసారి అవకాశం ఇవ్వాలని అశోక్‌బాబు, బీటీ నాయుడు, దువ్వారపు కోరుతున్నారు. బీసీ కోటాలోనే బీద రవిచంద్ర కూడా ఆశిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్న జంగా కృష్ణమూర్తి ఆ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరిన సంగతి విదితమే. ఆ సమయంలోనే ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో ఆయనా రేసులో ఉన్నారు. జనసేనాని కోసం తన సీటు త్యాగం చేసిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వడం దాదాపు ఖాయమని చెబుతున్నారు.

# నేటినుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది.

# రాజధాని పేరుతో 3 ముక్కలాట

వారి ఆటలు సాగనివ్వను' అని తేల్చిచెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీల గెలుపు సంబరాలను మంగళవారమిక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. కొందరు టీడీపీ, ఎన్డీయే నాయకులు.. వైసీపీ నాయకుల కోసం పనిచేస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎన్డీయే నాయకులు పనిచేయాల్సింది ఎన్డీయే కార్యకర్తలకు మాత్రమేనని గుర్తుంచుకోవాలని హితవుపలికారు. 'రాజధాని పేరుతో 3 ముక్కలాట ఆడారు. అమరావతిని శ్మశానం అన్నారు. రాజధానిని అభివృద్ధి చేయకుండా సర్వనాశనం చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రపంచబ్యాంకు నిధులు తీసుకొచ్చి తిరిగి గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు 2019 నాటికి 72 శాతం పనులు పూర్తయ్యాయి. వైసీపీ దానిని నిర్వీర్యం చేసింది. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2020కే పూర్తి చేసి జాతికి అంకితం చేసే వాళ్లం. వైసీపీ నిర్వాకం కారణంగా డయాఫ్రం వాల్ ధ్వంసమైంది. అది చూసి బాధపడినవారిలో నేను మొదటివాడిని. విశాఖ స్టీల్ ప్లాంట్ పనైపోయిందని అనుకున్నారు. రాష్ట్ర ప్రజల సెంటిమెంట్‌ను నిర్వీర్యం చేయొద్దని కేంద్రాన్ని కోరాను. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి గాడిలో పెట్టేందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోంది.' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే..

హామీలన్నీ ఒక్కటొక్కటిగా.. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఆర్థిక ఆరాచకానికి పాల్పడ్డారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలా అన్న ఆలోచనతో నిద్ర కూడా పట్టలేదు. కేంద్రాన్ని ఏమడగాలో తెలియని పరిస్థితి నుంచి నెమ్మదిగా రాష్ట్రాన్ని గాడిన పెడుతూ వచ్చాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కటొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని మరోసారి పొందగలిగాం. 2024 ఎన్నికలు చరిత్ర సృష్టిస్తే, ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆ చరిత్రను సుస్థిరం చేశాయి. మొదటి ప్రాధాన్య ఓటుతోనే ఇద్దరు ఎమ్మెల్సీలు గెలవడం గొప్ప విషయం. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి బలపరచిన ఇద్దరు అభ్యర్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. పట్టభద్రుల స్థానాల్లో ఇంత భారీ మెజారిటీ రావడం ఇదే మొదటిసారి.

**పార్టీని గౌరవించేవారిని పార్టీ గౌరవిస్తుంది**

సీటు కోల్పోతే ధైర్యం కోల్పోకుండా పనిచేయడం ముఖ్యం. పార్టీపరంగా తీసుకునే నిర్ణయాలను గౌరవించినవారిని.. తిరిగి గౌరవించే బాధ్యత పార్టీ తీసుకుంటుంది. తెనాలి సీటు నాదెండ్ల మనోహర్‌కు ఇవ్వాల్సి వస్తోందని చెప్పగానే ఆలపాటి త్యాగం చేశారు. ఆలపాటి గెలుపు కోసం మనోహర్ కూడా తీవ్రంగా శ్రమించారు.

**ఎవరికీ దక్కని అదృష్టం నాది: ఆలపాటి**

టీడీపీలో ఎవరికీ దక్కని అదృష్టం తనకు దక్కిందని నూతన ఎమ్మెల్సీ ఆలపాటి రాజా పేర్కొన్నారు. ఈ గెలుపు తన బాధ్యతను మరింత పెంచిందని పేరాబత్తుల రాజశేఖరం తెలిపారు.

# ఓటేయలేని పట్టభద్రులు, టీచర్లు

సైతం ఓటు నమోదులో కీలకంగా వ్యవహరించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ గ్రాడ్యుయేట్ పరిధిలో 1.95 లక్షల ఓట్లకు 1.15 లక్షల ఓట్లు పోల్ అయ్యాయి. ఈసారి అదే సెగ్మెంట్‌లో 3.55 లక్షల ఓట్లు నమోదు కాగా, 2.52 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఇందులో చెల్లకుండా పోయిన గ్రాడ్యుయేట్ 28 వేలు ఉండటంతో, ఓటు వేసే విషయంలో ముందస్తుగా ఎలాంటి అవగాహన కల్పించకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్న విమర్శలున్నాయి. ఈసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మొత్తంలో టీచర్ ఓటర్లకు డబ్బులు పంచేవారని వార్తలొచ్చాయి. కొందరు అభ్యర్థులు ఓటును బట్టి.. రూ.5,000, రూ.8,000, రూ.10,000 వరకూ పంచారన్న విమర్శలు ఉన్నాయి. ఇక పట్టభద్రుల విషయానికి వస్తే కొందరు అభ్యర్థులు ఓటుకు రూ.1,000, మరికొందరు రూ.1,500 చొప్పున పంచినట్టు ప్రచారం జరిగింది. అభ్యర్థులు చదువుకున్న వారని, తమ వైపునకు తిప్పుకునేందుకు డబ్బులు ఇస్తే.. తీరా వేలాది ఓట్లు చెల్లకుండా చేసి తమ డబ్బును నీళ్లలో పోశారని లోలోపల బాధపడుతున్నారు. చెల్లకుండాపోయిన ఓట్లు ఎవరి ఓటమికి దారితీస్తాయోనని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది ఓటు వేశాక.. ప్రాధాన్య అంకెకు ముందు సున్నా పెట్టడం, లేదా అంకెకు సున్నా చుట్టడం, ఫొటోలు చించడం, తొలి ప్రాధాన్యం ఒకరి కంటే ఎక్కువ మందికి ఇవ్వడం, ఫొటోలకు ముందు టిక్ పెట్టడం, సంతకం చేయడం, ముద్రలు వేయడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాయడం, వ్యక్తిగత సమస్యలు రాయడం తదితర పొరపాట్ల వల్ల ఓట్లు చెల్లకుండా పోయాయి. మరోవైపు భారీగా ఓట్లు చెల్లకుండా పోవడంపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఆగడం లేదు. వీరి కంటే చదువురాని నిరక్షరాస్యులు నయమంటూ పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని



వంతారాను ప్రారంభించిన అనంతరం అనంత్ అంబానీతో కలిసి ప్రధాని వంతారా మొత్తం కలియదిరిగారు. ఈ కేంద్రంలో పునరావాసం పొందుతున్న వివిధ రకాల జంతువులతో సరదాగా గడిపారు. సింహం పిల్లలు, చిరుతపులి పిల్లలకు పాలు పట్టారు. ఏనుగులు, జిరాఫీలకు ఆహారం అందించారు. జంతువుల కోసం ఏర్పాటు చేసిన ఎంఆర్ఐ, సిటీ స్కానింగ్ సెంటర్లను, ఐసీయూ వంటి అధునాతన సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాలిటీ వైల్డ్‌లైఫ్ హాస్పటల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ స్కానింగ్ తీయించుకుంటున్న ఆసియా సింహాన్ని గమనించారు. ప్రమాదంలో గాయపడిన చిరుతపులికి శస్త్రచికిత్స చేస్తున్న ఆపరేషన్ థియేటర్‌ను సందర్శించారు. ఏనుగులు త్వరగా కోలుకోవడానికి ఉపయోగపడే హైడ్రోథెరపీ పూల్‌ను పరిశీలించారు. జీబ్రాలతో కలిసి నడిచారు. చింపాంజీలతో ఫొటోలు దిగారు. పెద్ద కొండ చిలువలు, రెండు తలల పాములు, రెండు తలల తాబేళ్లు, మొసళ్లు, సీల్స్‌తో సహా ప్రపంచంలోని కొన్ని అరుదైన జాతులను వంతారాలో సంరక్షిస్తున్నారు. పర్యావరణ సుస్థిరతను, వన్యప్రాణుల సంక్షేమాన్ని ప్రోత్సహిస్తూనే జంతువులకు సురక్షితమైన ఆవాసాన్ని కల్పిస్తున్న వంతారాను ప్రారంభించడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఇంతటి దయగల పనిచేస్తున్న అనంత్ అంబానీ, అతని బృందాన్ని అభినందిస్తున్నానని చెప్పారు. వంతారాలో పనిచేస్తున్న వైద్యులు, సహాయక సిబ్బంది, కార్మికులతో ప్రధాని మోదీ మాట్లాడారు.

# సోషల్ ఖాతాలపై 'ఐ'టీ!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, : పన్ను ఎగవేతదారుల ఆటకట్టించేందుకు ఆదాయ పన్ను (ఐటీ) చట్టాన్ని ప్రభుత్వం మరింత పటిష్ఠం చేయనుంది. ఆర్థిక లావాదేవీలలో డిజిటలైజేషన్ విధానం పెరుగుతున్న నేపథ్యంలో ఐటీ చట్టాన్ని తదనుగుణంగా ఆధునీకరించనున్నది. ఈ మేరకు ఐటీ చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ఐటీ బిల్లును ప్రతిపాదించనున్నది. ఈ బిల్లు ప్రకారం ఇంతవరకు ఇండ్లు, కార్యాలయాలలో మాత్రమే సోదాలు నిర్వహించిన ఐటీ అధికారులకు ఎవరైనా పన్ను ఎగవేస్తున్నారన్న అనుమానం కలిగితే వారి ఈమెయిల్స్, బ్యాంక్ ఖాతాలు, వాణిజ్య లావాదేవీలను కూడా తనిఖీచేసే అధికారం లభించనుంది. ఐటీ చట్టాన్ని ప్రభుత్వం వర్చువల్ డిజిటల్ స్పేస్ (వీడీఎస్)కు కూడా విస్తరించనుంది. వీడీఎస్‌లో సామాజిక మాధ్యమాలు, ఈమెయిల్ సర్వర్లు, ఆన్‌లైన్ బ్యాంక్, పెట్టుబడులు, ట్రేడింగ్ అకౌంట్లు, క్లౌడ్ సర్వర్లు, డిజిటల్ యాప్స్, ఇతర ఆన్‌లైన్ వేదికలన్నింటినీ చేర్చింది. పన్ను ఎగవేస్తున్నారన్న అనుమానం కలిగితే వారి ఆన్‌లైన్ కార్యకలాపాలన్నింటినీ తనిఖీ చేసే అధికారం ఐటీ విభాగానికి కల్పించింది. ఐటీ విభాగానికి చెందిన జాయింట్ డైరెక్టరు, అడిషనల్ కమిషనర్లు, ఆదాయపు పన్ను అధికారుల స్థాయి ఉన్న వారికి మాత్రమే ఆన్‌లైన్ తనిఖీలు చేసే అధికారం కల్పించనుంది.

**గోప్యత హక్కుకు భంగం**

ఆదాయపు పన్ను శాఖకు కల్పించనున్న అధికారాలు పౌరుల ప్రాథమిక హక్కుకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చట్టపరమైన పర్యవేక్షణ లేదా విధానపరమైన రక్షణ లేకపోతే, ఈ కొత్త చట్టం దుర్వినియోగమయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని హెచ్చరించారు. ఓ సంస్థకు చెందిన అధికారిపై విచారణ జరిపే క్రమంలో ఐటీ శాఖ ఆ కంపెనీకి చెందిన కీలకమైన సమాచారాన్ని పొందే అవకాశం లేకపోలేదని అంటున్నారు. తమ అంతర్గత కమ్యూనికేషన్లను, ఆర్థిక రికార్డులు ఇక బహిరంగమవుతాయని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం పన్ను విధానాన్ని ఆధునీకరించడం, నల్లధనాన్ని వెలికితీయడం లక్ష్యంగా ఈ చట్టాన్ని తెస్తున్నప్పటికీ, చట్టబద్ధమైన రక్షణలు లేకుండా ఐటీ శాఖకు విస్తృత అధికారాలు కల్పించడం ద్వారా గోప్యతల ఉల్లంఘనకు, ఏకపక్ష నిఘాకు దారి తీస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# 15 కిలోల బంగారం స్మగ్లింగ్..

## కన్నడ నటి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరు: కన్నడ నటి రాన్యా రావును బెంగళూరు విమానాశ్రయంలో రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు సోమవారం అదుపులోకి తీసుకొన్నారు. ఆమె నుంచి 14.8 కిలోల బంగారాన్ని సీజ్ చేశారు. గత 15 రోజుల్లో ఆమె నాలుగుసార్లు దుబాయ్ వెళ్లడాన్ని గమనించిన అధికారులు ఆమెపై నిఘా ఉంచారు. ఓ ఐపీఎస్ అధికారికి ఆమె దగ్గరి బంధువని వారు తెలిపారు. ఆమె ఎయిర్‌పోర్టులో దిగినప్పుడల్లా తాను డీజీపీ కూతురునని ప్రచారం చేసుకొనేదని తేలింది. ఇందులో అధికారుల పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రితోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిశారు. ప్రహ్లాద్ జోషి నివాసంలో ఉదయం, సాయంత్రం రెండుసార్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2014-15 వానాకాలం సీజన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు రూ.1,468.94 కోట్లు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కోరారు. 2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫ్ఎసఏ) కింద పంపిణీ చేసిన బియ్యానికి రూ.79.09 కోట్ల బకాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) గడువును ప్రతినెలా కాకుండా కనీసం నాలుగు నెలలకు పొడిగించాలని కోరారు. అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు.

**4 వేల మెగావాట్ల అనుమతిని పునరుద్ధరించండి**

రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించాలని ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం.. తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖకు సంబంధించి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు తెలిపారు. సుమారు రూ.2 వేల కోట్లు కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సి ఉందని అన్నారు.

3
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
బుధవారం 5 -3-2025

# పీవీ సునీల్ ను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన దళిత ఉద్యోగ సంఘాలు

**సింగరాయకొండ: అస్త్రం ప్రతినిధి :** దళిత సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ పి వి.సునీల్ కుమార్ ఐపిఎస్ సస్పెండ్ చేయడం రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం, వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, దళిత రైట్స్ ఫెడరేషన్, అంబేద్కర్ ఇండియా మిషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. దళిత ఉద్యోగ సంఘాల సభ్యులు అందరూ సింగరాయకొండ అంబేద్కర్ లైబ్రరీ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక బాబు మాట్లాడుతూ దళిత ఉద్యోగులని భయపెట్టి సస్పెండ్ చేయడం సిగ్గుచేటని, ప్రభుత్వ పరిమిషన్తో తన సొంత ఖర్చులతో విదేశాలకు వెల్లిన సరే కేసు నమోదు చేసిన, సస్పెండ్ చేయడం హాస్యస్పదంగా ఉన్నదని, వేల కోట్లు కొల్లగొట్టిన విదేశాలకు పారిపోయినటువంటి వారిని వదిలిపెట్టి, బ్యాంకులకు డబ్బులు ఎక్కువట్టినటువంటి దొంగలను వదిలిపెట్టి చట్టంను కాపాడే పోలీసులను సస్పెండ్ చేయడం నాటి సమాజం తలదించుకునేలా ఉన్నదని, ప్రభుత్వ వ్యవస్థల మీద ప్రజలకి నమ్మకం పోతుందని అశోక్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వర్గీకరణ వ్యతిరేక కొండేపి నియోజకవర్గం అధ్యక్షులు పులకర కృష్ణయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో దళితులందరూ కూడా ఓటు ద్వారా తగని బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎం జిల్లా కన్వీనర్ పులి అంకయ్య మాట్లాడుతూ అనేకమంది దోపిడీలకి, అక్రమాలకు పాల్పడ్డ వాళ్ళని వదిలి పెట్టీ ,దళితులైన ఉద్యోగుల పట్ల చిన్నచూపుతో దళిత ఉద్యోగాలను, దళిత ఆఫీసర్ని ఇబ్బందా పెట్టాలనుకోవడం అవివేక చర్యని. ఇలాంటి వాటిని కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగబద్ధంగా ఎదుర్కొని భవిష్యత్తులోదళిత ఉద్యోగులకు ఎటువంటి అన్యాయం జరిగిన రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం, మరియు దళిత రైట్స్ ఫెడరేషన్ అద్యక్షులు టి.క్రాంతి కుమార్, ఏ ఐ ఎం



ప్రకాశం జిల్లా అధ్యక్షులు కసుకుర్తి అగమనరాజు లు మాట్లాడుతూ అందరు కూడా కలిసికట్టుగా అండగా నిలబడి ఎదుర్కొంటారని చెప్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , వర్గీకరణ వ్యతిరేక పోరాట జేఏసీ జిల్లా నాయకులు ఎర్రజర్ల ఉజ్వల్, శెట్టి కోటేశ్వరావు గారు, జమ్మలమడుగు రామకోటయ్య, అంచు పోగు శ్రీను, ఆరేటి లక్ష్మీనారాయణ, మిడసల కోటయ్య, దాసరి కొండలరావు,టి.క్రాంతి కుమార్ , గడతోటి బ్రహ్మయ్య,కసుకుర్తి నాని బాబు,శ్రీధర్, ప్రశాంత్, కార్తీక్ ప్రదీప్ శ్రీను నవీన్ ,విజయ్ భరత్, బాలకోటయ్య అభిషేక్, రాజేష్, మరియు దళిత ఉద్యోగుల సస్పెన్షన్ను పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : తహసిల్దార్ ఆదిలక్ష్మి



**సంతనూతలపాడు అస్త్రం ప్రతినిధి :** మహిళలు వంటింటికే పరిమిత కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సంతనూతలపాడు తహసిల్దార్ వేమూరి ఆదిలక్ష్మి కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నాలుగో రోజున ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శన కార్యక్రమములో తాహ సిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సంతనూతలపాడు సూపర్వైజర్ పి నాగలక్ష్మి అధ్యక్షుత వహించారు. ప్రతి మహిళ రోజుకు ఒక గంట పాటు ఆర్థిక స్వాతంత్రం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాహ సిల్దార్ ఆదిలక్ష్మి పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళల పాత్ర అధికమన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను తల్లులతోపాటు టీచర్లు కూడా వారి అభ్యున్నతకు అదే పాత్ర పోషిస్తున్న విషయం ప్రతి ఒక్కరుకు తెలిసిందేనని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాల అభ్యున్నతకు టీచర్లు నడుం బిగించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలు బలోపేతానికి టీచర్లు చేస్తున్న కృషిని మండల జడ్పిటిసి సభ్యురాలు దుంపా రమణమ్మ తన ప్రసంగంలో కొనయాడారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లేముందు వారిని మరింతగా పాఠశాలల పట్ల శ్రద్ధ పెంచేందుకు అంగన్వాడి కేంద్రాలు దోహద పడనున్నాయని జడ్పిటిసి రమణమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు తయారుచేసిన పోషకాహారాలలతో ప్రదర్శన నిర్వహించారు. వీటిని తహసిల్దార్ వి. ఆదిలక్ష్మి, జెడ్పిటిసి డి. రమణమ్మ, వెలుగు ఎపిఎం టి బాబురావు, మండల పరిషత్ ఏవో విజయలక్ష్మి సీనియర్ అసిస్టెంట్ శకుంతల, సి హెచ్ ఓ. ఆర్. ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి నాగలక్ష్మి, ఆర్ పార్వతి బాయ్ తదితరులు తిలకించి నాణ్యమైన పోషకాహారాలను తయారుచేసిన అంగన్వాడీ టీచర్లను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లకు యోగా క్లాసులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తదితర వాటిపై వివరించారు. సంతనూతలపాడు, వేములపాడు, ఐ. సి.డి.ఎస్. సెక్టార్ లు ఆధ్వర్యంలో ఈ పోషకాహార ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ఏపీలో త్వరలో లక్ష మందికి కుట్టు మిషన్లు ఇస్తాం: మంత్రి సవితజి

**అమరావతి : అస్త్రం ప్రతినిధి :** ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన 1.02 లక్షల మంది మహిళలకు టైలరింగ్లో ఉచితంగా శిక్షణతో పాటు కుట్టు మిషన్లు అందిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అన్ని నియోజకవర్గాల్లోనూ ఈనెల 8 నుంచి శిక్షణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. లబ్ధిదారుల వీలుకు అనుగుణంగా 45-90 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వీటికి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఆసక్తి కల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు.

# పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం



గుంటూరు,మార్చి4(ఆర్ఎన్ఎ): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించారు. మొత్తం తొమ్మిది రౌండ్లకు గానూ, మంగళవారం తెల్లవారుజామున 5:50 గంటల సమయంలో చివరి రౌండ్ పూర్తయ్యే సరికి ఆయనకు 82,320 ఓట్ల ఆధిక్యం వచ్చింది. 7వ రౌండ్ ముగిసే సరికి ఆయనకు 1,18,070 ఓట్లు వచ్చాయి. మొత్తం 2,41,873 ఓట్లు పోలవగా, ఏడో రౌండ్ పూర్తయ్యే సరికి 21,577 చెల్లని ఓట్లుగా గుర్తించారు. దీంతో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడంతో ఆలపాటిని విజేతగా ప్రకటించారు. ఇక తొమ్మిదో రౌండ్ పూర్తయ్యే సరికి ఆలపాటికి 1,45,057 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి లక్ష్మణరావు 62,737 ఓట్లు సాధించారు. ఆలపాటి రాజాకి 82,320 ఓట్ల మెజార్టీ దక్కింది. చెల్లుబాటు అయిన ఓట్లలో 60 శాతం పైగా ఓట్లను ఆలపాటి సాధించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ తరపున పోటీచేసిన గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. పోటాపోటీగా సాగిన ఎన్నికలో ఏపీటీఎఫ్ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ మీద ఆయన గెలుపొందారు. ఏయూలో జరిగిన ఓట్ల లెక్కింపు పక్రియ చివరివరకు ఉత్కంఠగా సాగింది. ఈ ఎన్నికల్లో 10 మంది బరిలో ఉన్నా.. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులునాయుడు, పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి, ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ మధ్యే పోటీ నెలకొంది. నువ్వానేనా అన్నట్లు పోటీ సాగగా ఆఖరుకు రఘువర్మను ఎలిమినేట్ చేశారు. మొత్తం పోలైన ఓట్లు 20,791 అయితే చెల్లిన ఓట్లు 20,135. ఇందులో 10,068 ఓట్లతో మేజిక్ ఫిగర్ని అందుకోవాల్సి ఉండగా గాదెకు 12,035 ఓట్లు వచ్చాయి. దీంతో ఆయన గెలిచినట్లు ప్రకటించారు.



# రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా

## ప్రజలు కూటమి వైపే, ఫలితం కూటమి వైపే

**రాజంపేట పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య**

**సిద్ధవటం అస్త్రం ప్రతినిధి :** వైకాపా ప్రభుత్వంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో అసెంబ్లీ లో టిడిపికి బలం కేవలం 20 లోపు శాసనసభ్యులు మాత్రమే ,అయినప్పటకి మొక్కవోని దీక్షతో గెలుపు ఓటములతో పనిలేకుండా బరిలోకి దిగి గ్రాడ్యుయేట్ల మద్దతుతో పోటీ చేసిన 3 చోట్ల అఖండ విజయం సాధించి రాష్ట్రంలో సత్తా చాటడం జరిగింది,అంతేకాని ప్రజలు అధికారం ఇచ్చారు కదా ఇతరులని నామినేషన్ కూడా వెయ్యకుండా అడ్డుకుని గెలవాలి అని ఏనాడూ అనుకోలేదు,కానీ వైసిపి ఓటమి భయంతో అసలు పోటీలోనే లేకుండా ఉన్నారని రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతున్నదన్నారు

# లింగంపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం







**సిద్ధవటం అస్త్రం ప్రతినిధి:** సిద్ధవటంమండలం టక్కోలి రైతు సేవా కేంద్రం పరిధిలో ఖాజీపల్లి, లింగంపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కె.రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం వేళలో క్షేత్ర సందర్శన, అనంతరం గ్రామ సభ నిర్వహించి ప్రొద్దుతిరుగుడు, నువ్వులు, వేరుశనగ పంటలో సస్య రక్షణ చర్యలు సకాలం లో తీసుకోవాలని తెలిపారు.అనంతరం టక్కోలు రైతు సేవా కేంద్రంలో ఏపీ సీ ఎం ఎఫ్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై ప్రతి రైతుకు వివరించాలని , వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. జింక్ లోప నివారణకు చిలేటెడ్ జింక్ 2గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.అలాగే చౌడు భూములు యాజమాన్యం, సాగునీటి పరీక్ష ప్రాధాన్యత వివరించారు .వరిలో ఆకుముడత, కాండం తొలుచు పురుగు నివారణ చర్యల పై వివరించారు.యూరియా వినియోగాన్ని తగ్గించండి, పోటాష్ ఎరువు ను కూడా వేయాలని తెలిపారు. వారం లో ప్రతి మంగళ, బుధవారం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తమని తెలిపారు.కావున రైతు సోదరులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలనీ మనవి చేశారు.ఈ కార్యక్రమాల్లో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ఆకుల వంశీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ప్రజల అస్త్రం
బుధవారం
5 -3-2025



సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం 5 -3-2025


# మునాళ్ళ ముచ్చటగా సిసి రోడ్లు!!

## నాణ్యత లోపం రోడ్లకు శాపం!!!?

## నిర్మించి నెలలు కాకుండానే శిధిలం??

## స్పందించని యంత్రాంగం.



చీడికాడ అస్త్రం ప్రతినిధి : నాణ్యత లోపం, అధికారుల నిర్లక్ష్యం వెరసి సిమెంట్ రహదారులకు శాపంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గ్రామాల్లో సిమెంట్ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఉపాధి హామీ నిధులనుండి ప్రతి గ్రామంలో సిమెంట్ రహదారులు నిర్మిస్తున్నారు. గ్రామములో సిమెంట్ రోడ్లు వస్తున్నాయి తిరిగేందుకు ఇబ్బంది లేదని ప్రజలు సంతోషం పడుతుంటే ఆ సంతోషం మూన్నాళ్ళ ముచ్చట గా మారుతుందని భావించలేకపోతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం పంచాయతీ శివారు గుడివాడ గ్రామంలో ఇటీవల సిమెంట్ రహదారులు నిర్మించారు. రహదారులకు నీటి తడుపు పెట్టాలని, రోడ్లకు ఇరువైపులా గ్రావెల్ తో కప్పాలని నిబంధనలు ఉన్నప్పటికీ గుత్తేదారు నాణ్యతకు పాత్ర వేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ నేటికీ కప్పడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇదే కాకుండా రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల నిర్మించి రెండు నెలలు తిరగకుండానే రోడ్లు శిధిలమవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించలేదని దీనివల్ల సిమెంట్ రోడ్లు నిర్మించిన కొన్ని నెలల్లోనే శిథిలమవుతున్నాయని అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించడమే కాకుండా నాణ్యతతో సిమెంట్ రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# పోలీసుల ఆధ్వర్యంలో కళాశాల పాఠశాలలో వక్తృత్వ పోటీలు

### అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా

**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనలతో, జిల్లా పోలీసు శాఖ మార్చి 1నుండి "మహిళా సాధికారత వారోత్సవాలు" నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధించిన ప్రగతిని గురించి అవగాహన కల్పించడం, మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం, అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని, మంగళవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, తమ అభిప్రాయాలను ప్రదర్శించారు.ఈ పోటీల్లో విజేతలను మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా, పోలీసు అధికారులు మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాల వినియోగ పద్ధతి, సైబర్ నేరాల ముప్పు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నేరాలు ఎదురైనప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పోలీస్ సహాయం ఎలా పొందాలో వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు క్రింది హెల్ప్‌లైన్, చైల్డ్ హెల్ప్ లైన్: 1098,మహిళా హెల్ప్ లైన్: 181,పోలీస్ హెల్ప్ లైన్: 100/112,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామూహిక వివాహాలకు దరఖాస్తులు ఆహ్వానం



**జీ.కే వీధి అస్త్రం ప్రతినిధి :** త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ ఆశీస్సులతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సారాద్యంలో నిర్వహించు సామూహిక వివాహాలకు అర్హులైన నిరుపేద యువతి,యువకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దార్మిక సంస్థల సేవ ప్రతినిధులు ప్రసాద్,కొర్ర బలరాం (ఆదివాసి అర్చక సేవ సంఘం అధ్యక్షులు) కంకిపాటి గిరిబాబు (దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమన్వయకర్త ) తెలిపారు.వివాహ బంధంతో ఒక్కటవ్వాలనే ఉద్దేశంతో నిరుపేద యువతి, యువకులకు కళ్యాణ యోగం కల్పిస్తూ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఏజెన్సీ ప్రాంతంలో ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో దానధర్మచారి ట్రబుల్ ట్రస్టు పూర్తి సహాయ సహకారాలతో సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సామూహిక వివాహాలు కార్యక్రమం ద్వారా వివాహం చేసుకునే వధువు వరులకు నూతన వస్త్రాలు,మధుపర్కాలు,ఖాళీ మెట్టెలు,తలంబ్రాలు,పూలదండలు, కర్పూర దండలను సమస్త ఆధ్వర్యంలో ఉచితంగాఅందించడం జరుగుతుందనితెలిపారు.సామూహిక వివాహాలకై దరఖాస్తు చేసుకునే అభ్యర్థులుపురుషులు 21 సంవత్సరాలుస్త్రీలు18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని ఇరు కుటుంబాలకు అంగీకారంతో వివాహం చేసుకొనే వారై ఉండాలని అందుకు వీలుగా తల్లిదండ్రులు,అత్తమామల అంగీకారంతో వధూవరుల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 200 జంటలకు వివాహంఅందించాలని సంకల్పంతో దానధర్మచారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలాఖరున నిర్వహించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులతో పాటు పూర్తి సమాచారానికి కొర్ర బలరాం(గూడెం) 9441435750, అలాగే కంకిపాటి గిరిబాబు 6303477680 (పెదవలస) జర్త రాజబాబు 8985224251 (గోవాడ) లను సంప్రదించాలని కోరారు.

# పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బత్తి రాజశేఖర్



**కె కోటపాడు అస్త్రం ప్రతినిధి:** విశాఖపట్నం పార్లమెంటరీ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు, న్యాయవాది, బత్తి రాజశేఖర్ ను విశాఖపట్నం పోక్సో కోర్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ మంగళవారం జీవోను విడుదల చేశారు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ఉత్తరాంధ్ర మొట్టమొదటి తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత ఫస్ట్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఇవ్వడం మంచి పరిణామమే అని చెప్పాలి, న్యాయవాది బత్తి రాజశేఖర్ మొదటి నుంచి టిడిపి కి మంచి సేవలు అందించారు, కే కోటపాడు మండల కేంద్రం లో రాజశేఖర్ తండ్రి బత్తి సన్యాసి నాయుడు టిడిపి కి ఎంతో సేవలందించారు. టిడిపిలో కే కోటపాడు మేజర్ పంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. రాజశేఖర్ విశాఖపట్నం పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షునిగా కొన్ని రోజుల్లోనే పార్టీ లీగల్ సెల్ కి ఎన్నో సేవలందించి లీగల్ సెల్ ను ఒక తారస్థాయికి తీసుకెల్లారు, దాంతో రాజశేఖర్ లోకేష్ దృష్టిలో పడడం ఆయన మన్ననలు పొందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో లీగల్ సెల్ సేవలు అమోఘంగా ఉన్నాయన్నది అందరికీ తెలిసిన విషయమే, విశాఖ ఎంపీ భరత్ ఆశీస్సులు ఎమ్మెల్యేల ఆశీస్సులు పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆశీస్సులు, జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ఆశీస్సులు పూర్తిగా రాజశేఖర్ సొంతమే అయ్యా యనక తప్పదు. స్టేట్ లీగల్ సెల్అధ్యక్షులు పోసాని వెంకటేశ్వరరావు ఆశీస్సులు మెండుగా ఉండడం రాజశేఖర్ అదృష్టమే, జిల్లా ,రాష్ట్ర నాయకులకు ఇష్టమైన, కష్టపడిన వ్యక్తి రాజశేఖర్ అని లీగల్ సెల్ గర్వంగాచెప్పుకుంటారు,పొక్సో కోర్టు మూడు జిల్లాలు అయిన విశాఖపట్నం అనకాపల్లి ,అల్లూరి సీతారామరాజు, కీ స్పెషల్ పబ్లిక్ పాసిక్యూటర్ కావటం విశేషం, మాడుగుల నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లు బత్తి రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలిపారు, బత్తి రాజశేఖర్ మాడుగుల నియోజవర్గ వ్యక్తి కావడం చాలా ఆనందంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

### ఎంపీ సి.ఎం. రమేష్

**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** వేసవికాలంలో అనకాపల్లి జిల్లాలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీల్లో, మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా నీటి కొరత ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా జరిగేలా అందుబాటులో ఉన్న నీటి వనరులను, బోర్ వెల్స్ ను, వాటర్ ట్యాంకులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తదనుగుణం గా సంబంధిత జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పనిచేసేలా చూడాలని కలెక్టర్ ను ఎంపీ కోరారు.








# అంగన్వాడి కేంద్రంలో యోగ

కే. కోటపాడు అస్త్రం ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యోగ నిర్వహించారు. సిడిపిఓ వి మంగతాయారు, సూపర్వైజర్ ఎల్ బి సుశీల, ఎన్ కళ్యాణి రాములమ్మ, ఆదిలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు కుమారి, లక్ష్మి, గౌతమి, మహిళా పోలీస్ లు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థం మహోత్సవం

### రసవత్తరంగా ఎడ్ల బల్ల పరుగు పందాలు





**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని కొత్తూరు ముత్యాలమ్మపాలెం గ్రామంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటల నుండి జిల్లా స్థాయి ఎడ్లబల్ల పరుగు ప్రదర్శన పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ మహోత్సవం సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు.జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ , మాజీ సర్పంచ్ గంధం జగ్గారావు, పెద్దడ వెంకటరమణ, సోమిరెడ్డి గోవింద పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 5 -3-2025

# పెదవలసలో యదేచ్ఛగా అక్రమ కట్టడాలు






## మహిళలకు అవగాహన కార్యక్రమం

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో మంగళవారం "ఆరోగ్యకరమైన మహిళలు - సంతోషకరమైన జీవితం" అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణా కార్యదర్శి సంధ్య రాణీ,అంగన్వాడీ టీచర్ గాయత్రి, లీల తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు తప్పక టీకాలు వేయించాలి



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని రైతులందరూ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారిని కే హెచ్ పి మంజూష రాణి సూచించారు. దేవరాపల్లి మండలం లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమము మంగళవారం నుండి ప్రారంభమై ఈనెల 31 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో వేయడం జరుగుతుందన్నారు. దేవరాపల్లి మండలం లోని గల పశువులన్నింటికి (4 నెలల వయసు పై బడిన) టీకాలు వేయించవలెనని. పశువులకు ఈ గాలికుంటు వ్యాధి సోకి కాలికి మూతిపైన పుండ్లు పుట్టి, నీరసించి చివరికి చనిపోయే ప్రమాదం ఉందన్నారు . అలాగే పశువులకు వ్యాధి సోకినట్లేతే మందులకు చికిత్స నిమిత్తం చాల రోజులుపడుతుందన్నారు.రైతులందరు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పక వేయించుకోవాలని కోరారు.

## ఘనంగా ప్రపంచ వినికిడి దినోత్సవం




రంపచోడవరం అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏరియా ఆసుపత్రి లో గల గిరిజన బాలల సత్వర చికిత్సా కేంద్రం (టి. ఇ. ఐ. సి)లో ప్రపంచ వినికిడి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు చెవి, వినికిడి, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను టి.ఇ.ఐ.సి సిబ్బంది వివరించారు. చెవులు ప్రతి ఒక్కరికి ఎంతో ప్రాముఖ్యత కల అవయువాలని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సతీష్, ఫిజియోథెరపిస్ట్ జ్యోతి, సైకాలజిస్ట్ రాజలక్ష్మి ,సోషల్ వర్కర్ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖరం విజయం

ఏలూరు: ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఉభయగోదావరి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయం సాధించారు. పీడీఎఫ్ అభ్యర్థి వీర రాఘవులుపై పేరాబత్తుల గెలుపొందారు. ఇప్పటి వరకు జరిగిన ఏడు రౌండ్లలోనూ రాజశేఖరం ఆధిక్యంలో నిలిచారు. ఆయన మొత్తం లక్షా 12వేల 331 ఓట్లు సాధించారు. అలాగే పీడీఎఫ్ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులుకు 41,268 ఓట్లు వచ్చాయి. ఈ క్రమంలో వీర రాఘవులుపై పేరాబత్తుల రాజశేఖరం 71,063 ఓట్ల ఆధిక్యతలో నిలిచారు. విజయానికి కావాల్సిన పోలైన ఓట్లలో 50 శాతం మొదటి ప్రాధాన్యత ఓట్లను కూటమి అభ్యర్థి సాధించారు.

## చోద్యం చూస్తున్న పంచాయతీ సిబ్బంది.

## మండిపడుతున్న పెసా ఉపాధ్యక్షులు





జీకే వీధి అస్త్రం ప్రతినిధి: మండలంలోని పెదవలస పంచాయతీ పెదవలస ప్రధాన కేంద్రంలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు కడుతున్న పంచాయతీ స్పందించడం లేదంటూ పెసా ఉపాధ్యక్షులు మండిపడుతున్నారు. ఈ సంఘటనపై పెసా ఉపాధ్యక్షులు సభ్యులు మాట్లాడుతూ మండలంలో కొంతమంది ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా గృహాలు,షాపులు నిర్మించుకుంటున్నారని,వీరికి కొత్తగా షాపులు,గృహాలు నిర్మించుకోవడానికి ఎవరు అనుమతి ఇచ్చారనేది తెలియడం లేదని, అనుమతులు ఉంటే గ్రామస్తులకు, పెసా కమిటీ కి తెలియజేయాలని సచివాలయ సిబ్బందికి విన్నవించినా స్పందించడం లేదని పెసా కమిటీ ఉపాధ్యక్షులు కంకిపాటి గిరిబాబు,కొర్ర బాలయ్య మండిపడ్డారు. అనుమతులు ఉన్నాయా లేదా అనేది తేలకుండానే గిరిజనేతరులు షాపులు నిర్మించుకుంటున్నారని తక్షణమే మండల అధికారులు స్పందించి విచారణ జరిపి పెదవలస గ్రామపంచాయతీ పెద్దల సమక్షంలో తేల్చాలన్నారు.గిరిజనేతర్లు గృహాలు షాపులు నిర్మించుకోవడం వల్ల పెదవలస గ్రామ గిరిజనులు నష్టపోతున్నారని వారికి న్యాయం చేకూర్చి రోడ్డుకి ఇరువైపులా ఉన్నటుషాపులకు హైవే ఎన్ హెచ్ 516 వాళ్ళు నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇచ్చారని,ఆ నష్టంలో గ్రామానికి సంబంధించి గ్రంథాలయం కూడా పోయిందని. ప్రస్తుతం ఆ గ్రంథాలయాన్ని పాత గ్రంథాలయం ఉన్న వెనకాల ఖాళీ స్థలంలో కొత్తగా గ్రంథాలయం నిర్మించుటకు గ్రామ పెద్దలు నిర్ణయించుకున్నారన్నారు. ఆ స్థలంలో గిరిజనేతరులు షాపులు గృహాలు నిర్మించుకుంటున్నారని,పంచాయతీలో ఉన్న సచివాలయ రెవెన్యూ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదని, అధికారులకు స్పందించకపోతే పెస గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసి అల్లూరి జిల్లా కలెక్టర్ కి నివేదించక తప్పదన్నారు.యుద్ధ ప్రతిపాదికన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షాన పెస కమిటీ సిబ్బంది పంచాయతీ ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామని పెస ఉపాధ్యక్షులు కంకిపాటి గిరిబాబు,కొర్ర బాలయ్య, గడుతూరి జైరామ్, కార్యదర్శిలు గెమ్మెలి దొరబాబు,కశింకోట రమణ, గుంట ధనుర్జయ్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ దువ్వాడ పై జనసేన నేతల ఫిర్యాదు



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పై వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారని కొవ్వూరు డి.ఎస్.పి కి కొవ్వూరుజనసేన నాయకులు మంగళవారం ఫిర్యాదు చేశారు. చంద్రబాబు వద్ద 50 కోట్లు పవన్ కళ్యాణ్ తీసుకున్నారని దువ్వాడ శ్రీనివాస్ చేసిన ఆరోపణ నిరూపించాలని, జన సైనికులను జన సైకోలు అన్న దువ్వాడ శ్రీనివాస్ వ్యాఖ్యలు వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి ఎం బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి కే సతీష్, నియోజవర్గ నాయకులు జి స్వామి, పి శివ పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదు

## మండలిలో స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి

అమరావతి:కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు పాపం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే అని, వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారన్నారు. విద్యుత్ ఛార్జీలు వాళ్లే పెంచి, వాళ్లే ధర్నాలు చేసి, వాళ్లే ప్రశ్నలు అడగడం ఒక వింత పరిస్థితి అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.విద్యుత్ ఛార్జీల పెంపు అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగాయి. సభ్యుల ప్రశ్నలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి సమాధానం ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచబోదు. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంది. గత కౌన్సిల్ సమావేశాల నుంచి పదే పదే సత్యదూరమైన ప్రచారం చేస్తున్నారు. వారు పెంచిన విద్యుత్ చార్జీలకు వారే ధర్నాలకు పిలుపునిస్తున్నారు, వాళ్లే ప్రశ్నలు వేస్తున్నారు. వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 2023-24 లోనే 15 వేల కోట్ల భారాలు వేశారు. రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడిదారులను తరిమికొట్టారు.




## 200 మందికి పోషక ఆహారం పంపిణీ

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు పట్టణంలో రామకృష్ణ మిషన్ ధర్మ వైద్యశాల రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో మతా శిశు సంరక్షణ పథకం ఇన్ఫోసిస్ వారి ఆర్థిక సహకారముతో మంగళవారం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి లో శిబిరం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు, 0-3 సంవత్సరాల పిల్లలకు ఉచిత మందులు పోషకాహారం పంపిణీ చేశారు. రక్త పరీక్షలు స్కానింగ్ ఇతర సంబంధించిన వైద్య పరీక్షలు ప్రత్యేక వైద్యుని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్యాంపు కార్యక్రమంలో 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి పోషకాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ టి వేణు మాధవి, ఎస్ కే ఎన్ మణికంత వారి సిబ్బందిరామకృష్ణ ట్రస్ట్ సభ్యులు స్వామి పరిజ్ఞాయ నందజీ మహారాజ్, స్వామి రఘువీరా నందజి మహారాజ్, స్వామి గీతాసార నందజి మహారాజ్, రామకృష్ణ మఠం భక్తులు వాలంటరీలు పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
అస్త్రం
ప్రజల
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం 5 -3-2025



## ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం


**చోడవరం అస్త్రం ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తీర్థ మహోత్సవం సందర్భంగా స్వామివారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. వేకువ నుండే భక్తశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమాధానం ఏర్పాటు చేశారు. అనంతరం ఎడ్ల పందాలు, గుర్రపు పందాలు, ముగ్గుల పోటీలు, సెటిల్ బ్యాట్మెంటు పోటీలు విజేతలకు బహుమతులను అందజేశారు.లక్ష్మీపురం గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవ కమిటీ తీర్థ మహోత్సవం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన బిజెపి నేతలు




జీకే వీధి అస్త్రం ప్రతినిధి: గూడెం కొత్తవిధి మండలం, దేవరపల్లి పంచాయతీ, సాగులు ఘాట్ రోడ్లో జీప్ బోల్తా పడిన విషయం తెలుసుకుని గాయపడ్డ బాధితులను బిజెపి మండల అధ్యక్షులు కాకురి శేఖర్ ,దేవరపల్లి వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు. పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. చింతపల్లి ఏరియా ఆసుపత్రి, పాడేరు ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్నా బాధితులు త్వరగా కోలుకోవాలన్నారు. చనిపోయిన మర్రి వెంకట్రావు( 55)కు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని, అతని భార్య మర్రి ఆసో కు తీవ్ర గాయాలు గాయాలయ్యాయని, చనిపోయిన మర్రి వెంకట్రావు కి సంతాపం తెలిపి అతని భార్య మర్రి ఆసోకు మనోధర్యం కల్పించి, ఏ అవసరం వచ్చిన తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ గ్రామస్తులు దేవరపల్లి వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు, వార్డ్ మెంబర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# మానవత్వం మంట కలసిన వేళ!







**పెద్దల జోక్యం తల్లి బిడ్డకు అన్యాయం!!?**

**చట్టాల కళ్ళకు గంతలు!!!**

**తల్లీబిడ్డకు .7 లక్షల పరిహారం!!**

**కేసు ఉపసంహరించుకునేలా పెద్దల పంచాయితీ!**

**చోడవరం అస్త్రం ప్రతినిధి**

**మహిళా చట్టాలు ఎన్ని ఉన్నా నిత్యం ఎక్కడో చోట మహిళలకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఒంటరి అయిన మహిళ ఉపాధి పొందుతుంటే మాయ మాటలు చెప్పి లోబరుచుకొని ఓ బిడ్డకు జన్మనిచ్చి తప్పించుకునేందుకు మానవత్వాన్ని మంటగలిపి పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్న సంఘటన తాజాగా అనకాపల్లి జిల్లా చోడవరంలో చోటుచేసుకుంది. చట్టాలు ఎన్ని ఉన్నా, చట్టాలు నేతలకు చుట్టాలు అన్న విధంగా చట్టాల కళ్ళకు గంతలు కట్టి పెద్దలమంటూ పంచాయతీ పెట్టి తల్లి బిడ్డకు పరిహారం అందజేసి కారకుడైన వ్యక్తిని కాపాడడం చూసిన పలువురు నోరు వెళ్ళబీస్తున్నారు.**

అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోభర్త చనిపో యిన మహిళకు దగ్గరై అండగా ఉంటానని నమ్మించి ఓ బిడ్డకు తండ్రి అయిన బైక్ మెకానిక్ తరపున పంచాయితీకి వచ్చిన పెద్దలు భవిష్యత్తులో తల్లీబిడ్డతో సంబంధం లేకుండా రూ.7 లక్షలు చెల్లించేలా ఒప్పందం కుదిర్చారు.చోడవరం మండలం గాంధీ గ్రామంలోని సిటిజన్ కాలనీకి చెందిన నూకరత్నం న్యాయం కోరుతూ బైక్ మెకా నిక్ సతీష్ ఇంటి ఎదుట మూడు నెలల పసిబిడ్డతో మౌనదీక్షకు కూర్చున్న విషయం తెలిసిందే. తనకు జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో దీక్ష చేపట్టడం పత్రిక ప్రతినిధులు అండగా నిలబడడంతో పంచాయతీకి సిద్ధమయ్యారు నేతలు.మారుతీనగర్ కు చెందిన సతీష్ ఏడాది కిందట తనను రెండో వివాహం చేసుకున్నాడని, ఇప్పుడు బిడ్డ పుట్టాక సంబంధం లేదంటూ ముఖం చాటేశాడని బాధితురాలు ఆవేదన వ్యక్తపరిచారు. పదిహేను రోజుల క్రితం అనకాపల్లిలోని మహిళా పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఒకసారి కౌన్సిలింగ్ హాజరై తర్వాత రావడం మానేశాడని. బిడ్డతో పాటు తనకూ న్యాయం చేయాలని కోరుతూ సతీష్ ఇంటి ఎదుట దీక్షకు కూర్చోగా. ఆదివారం సాయంత్రం గ్రామ పెద్దల సూచన మేరకు బాధిత రాలు ఆందోళన విరమించి బిడ్డతో ఇంటికి వెళ్లిపోయింది. నూకరత్నం తరపున గాంధీ గ్రామ సర్పంచి గాడి అప్పారావు, గ్రామ పెద్దలు, బైక్ మెకానిక్ సతీష్ తరపున నర్సయ్య పేట, అంకు పాలెం గ్రామాలకు చెందిన పెద్దలు ఉగ్గిన నాగేశ్వ రరావు, నాగబాబు, చందు రాంబాబు తదితరులు సోమవారం పంచాయతీ కార్యాలయం వద్ద సమావే శమై ఇద్దరి మధ్య రాజీ కుదిర్చారు. నూకరత్నంతో పాటు ఆమెకు పుట్టిన బిడ్డకు మూడు నెలల్లో రూ. 7 లక్షలు ఇచ్చేందుకు సతీష్ అంగీకరించాడు. అన కాపల్లి మహిళా పోలీస్ స్టేషన్లో ఉన్న కేసును ఉప సంహరించుకునేలా గ్రామ పెద్దలు నూకరత్నంతో అంగీకార పత్రం రాయించారు. పెద్దల జోక్యంతో తనకు



న్యాయం జరగదని భావించిన బాధితురాలు తప్పని పరిస్థితుల్లో అంగీకరించినట్లు తెలుస్తోంది. అయితే ఒక అభాగ్యురాలికి అన్యాయం జరిగితే అండగా ఉండి న్యాయం చేయాల్సింది పోయి అన్యాయానికి కారకుడైన వ్యక్తికి మద్దతుగా నిలిచి ఆ వ్యక్తి పరువును కుటుంబాన్ని కాపాడేందుకు ఒక అభాగ్యురాలి జీవితానికి వెలకట్టడం ఈ ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. చెప్పిన మాటలు నమ్మి సర్వస్వం అప్పగించి బిడ్డకు జన్మనిచ్చిన అభాగ్యురాలి కి వెలకట్టడం ఆమెకు వ్యక్తికి సంబంధం లేనట్లు తెగదింపులు చేయడం వల్ల ఆ బిడ్డ కు తండ్రి ఎవరు అన్నది సమాజానికి తెలియని పరిస్థితి నెలకొంది. బిడ్డ జన్మకు కారణమైన వ్యక్తి తనకు సంబంధం లేదని తప్పించుకుంటే ఆ చిన్నారి భవిష్యత్తులో తన తండ్రిగా ఎవరిని చూపిస్తుంది. ధ్రువీకరణ పత్రాల్లో ఎవరి పేరు పెడతారు. ఎవరి పేరు పెట్టకపోతే ఆ బిడ్డ పరిస్థితి ఏంటి, చిన్నారి ఎదిగి అమ్మ నాన్న ఎవరు, ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారు, ఎప్పుడు వస్తారని ప్రశ్నిస్తే ఆ తల్లి ఏ విధంగా సమాధానం చెబుతుందో నన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అభాగ్యురాలికి జరిగిన అన్యాయంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఒకసారి కౌన్సిలింగ్ కి పిలిచి తర్వాత రాకపోయినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే చట్టాలు నేతలకు చుట్టాలుగా వ్యవహరిస్తున్నాయనక తప్పదు. ఇంత జరుగుతున్నా చట్టాలు పట్టించుకోవడం చూస్తుంటే చట్టాల కళ్ళకు నేతలు గంతలు కట్టారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటువంటి సంఘటనలు జరుగుతుంటే రేపు మరొకరు ఇదే విధంగా ప్రవర్తించి కొంత నగదు ముట్టజెప్పి తప్పించుకోవడానికి అనుకూలంగా మారే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా నేతలు, చట్టాలు ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరంగా శిక్షలు పడే విధంగా కృషి చేస్తే సమాజంలో కొంతైనా మార్పు వస్తుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.

## వరుస ప్రమాదాలు జరుగుతున్న కనీసం జాగ్రత్తలు తీసుకోరా!

### హైవే అథారిటీ అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

**జి. మాడుగుల అస్త్రం ప్రతినిధి:** వరుస ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకుండా నివారణ చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే మీ నిర్లక్ష్యం ఏ విధంగా ఉందో అర్థమవుతుందని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు హైవే అథారిటీ అధికారులపై మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లమ్మసింగి నుండీ వయా జి.మాడుగుల, పాడేరు మీదుగా ఎన్ హెచ్ 516 ఇ హైవే రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు పక్కన ఉన్న గ్రామాల్లో దుమ్ము ధూళి పొగతో కూడుకుని రోడ్డు పక్కన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడి ఆసుపత్రుల్లో చేరి మరణిస్తున్నారని. ఒకవైపు అధిక దుమ్ము లేవడం వల్ల వాహనదారులు రోడ్డు కనిపించక నిత్యం చాలా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాద నివారణ చర్యలు సమీప ప్రజలకు ఇబ్బంది లేకుండా కనీస చర్యలు తీసుకోకుండా ఏ విధంగా రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారని ప్రశ్నించారు. మీ స్వార్థం కోసం నిబంధనలను పక్కన పెడితే ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని, తన నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు తలెత్తిన సమస్యలు తలెత్తిన సహించేది లేదన్నారు. ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారులకు, కాంట్రాక్టర్లకు తెలియ చేసిన కనీసం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం



చేశారు, రోడ్డు పనులు చేస్తూనే ప్రయాణికులకు రోడ్డు పక్కన ఉన్న గ్రామాలకు రాకపోకలు జరుగుతున్న వాహన దారులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా కనీసం రోడ్లకు నీళ్లు తడిపితే దుమ్ము లెగకుండా ఉండటమే కాకుండా ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఉంటాయని, అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు మంచిదే కానీ ప్రజలకు ఇబ్బంది తలెత్తుకుండా పనులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు పనులు వేగంగా చెయ్యాలని అధికారులకు తెలిపారు, ప్రమాద నివారణ చర్యలు తీసుకోకపోతే రేపు స్థానిక ప్రజలతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## లక్ష్మీపురం హైస్కూల్లో మండల స్థాయి క్విజ్ పోటీలు

చోడవరం అస్త్రం ప్రతినిధి :మండలంలోని లక్ష్మీపురం ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుండి 9 చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి తరగతికి ఇద్దరు చొప్పున ఒక గ్రూప్ కి 08 మందితో పాఠశాలకు ఒక గ్రూప్ కి అవకాశం కల్పించారు. ఈ క్విజ్ పోటీలు తెలుగు, గణితం, సైన్స్, సోషల్, జనరల్ నాలెడ్జ్ సబ్జెక్ట్స్ లలో నిర్వహించారు.మొదటి బహుమతి - 5000,రెండవ బహుమతి - 4000,మూడవ బహుమతి - 3000, నాలుగవ బహుమతి -2000, చొప్పున బహుమతులు కేటాయించగా. మొదటి బహుమతి లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెండవ బహుమతి చోడవరం మహాత్మ జ్యోతి రావు పూలే పాఠశాల, మూడవ బహుమతి తురుముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాలుగో బహుమతి గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐదవ బహుమతి కండి పల్లి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. వీరికి ఆయా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

